# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం**

# ఎంతెంత దూరం!

-వాణిశ్రీ

సుబ్బారావు గెడ్డం చేసుకుంటూ వుండగా ఫోన్ రింగైంది.

"ఏమేవ్! ఎవరో చూడు" అని గావుకేక పెట్టాడు.

"ఇంత పొద్దున్నే ఎవరండీ?" అని విసుక్కుంటూ వచ్చి రిసీవర్ ఎత్తి "హలో" అంది వసంత.

"బాగున్నాం వదినా... మీరు బాగున్నారా? పిల్లలు కులాసానా? అన్నయ్యగారు ఎలా ఉన్నారు?" వసంత మాటలు వినిపిస్తున్నాయి సుబ్బారావుకి. అతనికి అర్థమైపోయింది ఫోన్ చేసింది తన అక్క అని.



"అలాగే...అలాగే వదినా" అంటూ "ఏమండోయ్... మీ అక్కయ్య మీతో మాట్లాడతారుట" అన్నది వసంత.

సుబ్బారావు రిసీవర్ అందుకుని "హలో అక్కాయ్" అన్నాడు.

"ఒరేయ్ సుబ్బూ... మేం తిరుపతి వెళ్తున్నాంరా. ఈరోజు సాయంకాలం బయల్దేరుతున్నాం. నారాయణాద్రి గుంటూరు వచ్చేటప్పటికి పదవుతుందను కుంటాను. అక్కడ ఇంజన్ ఛేంజ్ చేసుకోవడానికి అరగంట ఆగుతుందట. నువ్వు స్టేషన్‌కి రా" అంది పార్వతి.

"అలాగే...అలాగే...అక్కాయ్"

"వచ్చేటప్పుడు మాకు డిన్నర్ తీసుకురా. మా పక్కింటి వాళ్లు కూడా మాతో వస్తున్నారు. ఆరుగురికి సరిపోయేటట్లు వండించి తీసుకురా"


పార్వతి మాటలు వింటూ "అలాగే అక్కాయ్..." అన్నాడు సుబ్బారావు నీరసంగా.

'హు... అక్క కాబట్టి వాళ్లకి తెమ్మంటే సరే. పక్కింటి వాళ్లకి కూడా



## సస్పెన్స్

'ఖుషీ'తో స్టార్ ఇమేజ్‌ని తెచ్చుకున్న భూమిక మిస్సమ్మ, అనసూయ లాంటి పాత్రలను సమర్థవంతంగా పోషించింది. ఇప్పుడు ఏకంగా చిత్ర నిర్మాణ సంస్థనే స్థాపించి వరస చిత్రాలకు ప్లాన్ చేసింది. డౌన్ టౌన్ బానర్ మీద ఆమె నిర్మిస్తున్న మొదటి చిత్రం 'తకిట తకిట'లో అందరూ నూతన తారలే కావడం విశేషమైతే, హీరో ఎవరనేది మాత్రం సస్పెన్స్‌గా ఉంది. ఆమె భర్త భరత్ ఠాకూరే హీరో అని ఫిల్మ్‌నగర్‌లో గుసగుసలు వినిపించినా ఇంకా ఆ సస్పెన్స్ వీడలేదు. ఆ సస్పెన్స్ త్వరగా విడిపోవాలని కోరుకుందాం.




వండించి తేవాలంట. తేరగా వస్తుంటే సరి. పదిమందికి తెమ్మంటారు. బుద్ధి లేక పోతే సరి' అని గొణుక్కున్నాడు.

"నువ్వు పోయినసారి హైదరాబాద్ వచ్చినప్పుడు మా ఇంట్లో మర్చిపో యిన సెల్‌ఫోన్ చార్జర్ తెస్తున్నాను. స్టేషన్‌లో గుర్తుంచుకుని అడిగి తీసుకో. హడావిడిలో మర్చిపోతావేమో" అంది పార్వతి.

"అలాగే..! గుర్తుంచుకుని అడిగి తీసుకుంటాలే" అన్నాడు సుబ్బారావు.

"ఏంటండీ గుర్తుంచుకుని అడిగి తీసుకుంటానంటున్నారు?" కుతూహ లంగా అడిగింది వసంత.

"సెల్‌ఛార్జర్‌లే" అని గెడ్డం గీసుకోవడంలో మునిగిపోయాడు.

సుబ్బారావు భోజనం చేసి షాప్‌కి బయల్దేరాడు. అతను స్కూటర్ స్టార్ట్ చేస్తుంటే హడావుడిగా బైటికొచ్చింది వసంత.

"ఏమండీ... ఏం చెప్పకుండా వెళ్లిపోతున్నారు?" అంది.

"ఏంటి చెప్పేది?" అన్నాడు.

"అదే వదిన.. ఆరుగురికి భోజనం తెమ్మని చెప్పిందిగా. ఏం వండమం టారు? స్వీట్లు హిమనీలో తీసుకురండి"

"ఏం వండే పనిలేదు" అన్నాడు సుబ్బారావు మూతి ముడుచుకుని.

"హోటల్‌లో పార్శిల్ చేయించి పట్టుకెళ్తారా?"

"నేనసలు స్టేషన్‌కి వెళ్తేగా?"అని వెర్రి నవ్వు ఒకటి నవ్వాడు.

"అయ్యో వదిన అంతగా చెప్తే వెళ్లకపోతే బావుంటుందా?"

"బాగానే వుంటుంది. హు.. తనకు, తన మొగుడికీ కాక పక్కింటివాళ్లకి కూడా వండి తేవాలట. బడాయి కాకపోతే? రైల్లోనే కేటరింగోళ్లకి ఆర్డర్ ఇచ్చు కోవచ్చుగా?"

"అబ్బే...ఆ భోజనం బాగుండదు."

"నోర్మూయ్. రైల్లో కూడా ఇంటి భోజనం కావాలంటే కుదురుతుందా? అడ్జస్ట్ అయిపోవాలి. లేకపోతే వండుకుని తెచ్చుకోవాలి. ఆరుగురికి వండడ మంటే మాటలా? నీకెంత కష్టం?"

వసంత సుబ్బారావు ముఖంలోకి ఆశ్చర్యంగా చూసింది. తన కష్టం గురించి సానుభూతి చూపించడం ఇదే మొదటిసారి. పనిమనిషిని పెట్టమంటే "ఇంట్లో నువ్వు కష్టపడేదేముంది? వంటేగా? ఇల్లు ఊడవడానికి, అంట్లు తోమ డానికి మరో మనిషి కావాలా?" అని తిట్టిన మనిషేనా వంట కష్టం అంటు న్నాడు అనుకుని నివ్వెరపోయింది.

"పోనీ మీ సెల్ ఛార్జర్ అయినా తెచ్చుకోవడానికి వెళ్లాలిగా?" అన్నది ఆశ్చర్యం నుంచి తేరుకుంటూ.

"అవసరంలేదు. కొత్తది కొనుక్కున్నాను" అన్నాడు స్కూటర్ స్టార్ట్ చేస్తూ.

"పాపం స్టేషన్‌లో వదినగారు ఎదురుచూస్తూ ఉంటారేమో మీరొస్తారని" అంది వసంత.

"నేను ఈలోపలే ఏదో ఒకటి చెప్తాలే రావడంలేదనీ, నాకోసం వెయిట్ చేయవద్దని. వాళ్ల తిప్పలు వాళ్లు పడతారు. వేలకు వేలు యాత్రలకని ఖర్చు పెడతారు, తేరగా వస్తుందని ఇంట్లోంచి వండించి తేవాలి" అని గొణు క్కుంటూ వెళ్లిపోయాడు సుబ్బారావు. భర్త పీనాసి మనస్తత్వం తెలిసిందే కనుక వసంత నిట్టూర్చి ఇంట్లోకి వెళ్లిపోయింది.

***

సికింద్రాబాద్‌లో నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్ బయలుదేరింది.

నల్లగొండలో ట్రైన్ ఆగగానే పార్వతి భర్త మోహన్ అందరికీ వడల ప్లేట్లు తెచ్చి ఇచ్చాడు.

"ఇప్పుడెందుకండీ డబ్బు దండగ? గుంటూరులో ఎటూ భోజనం చేస్తాంగా?" అంది పార్వతి.

"మీ తమ్ముడ్ని నమ్ముకుంటే ఐనట్లే. మాడి చావాల్సిందే. అసలు స్టేషన్‌కి వస్తాడంటావా? నాకైతే నమ్మకంలేదు" నవ్వుతూ ఆట పట్టించాడు భార్యని.

"మా తమ్ముడు ఈ మాత్రం దానికి భయపడతాడా? చూస్తూ ఉండండి. కేరేజీలతో భోజనం తెస్తాడు" అన్నది పార్వతి.

"మీ తమ్ముడు పీనాసి పుల్లయ్య. నాకు తెలీదా. పెళ్లయిన దగ్గర్నుంచి చూస్తున్నాను. వాడితో సినిమాకు వెళితే జేబులోంచి డబ్బు తీయడు. తీరా నేను టిక్కెట్లు కొని తెస్తే 'అయ్యో బావా! మేనేజర్ మన ఫ్రెండే. నేను తెప్పిద్దా మనే లోపలకు వెళ్లాను అంటాడు. హోటల్‌కెళ్తే వెయిటర్ బిల్లు తెచ్చి సమయా నికి చెయ్యి కడుక్కునేందుకని వాష్‌బేసిన్ దగ్గరకు వెళ్తాడు. నేను ప్లేటులో డబ్బులు పెట్టాక 'నేనచ్చేవాడినిగా' అంటాడు' అంటూ మొదలుపెట్టాడు మోహన్. అతని మాటలకు కంపార్ట్‌మెంట్‌లో వున్నవాళ్లు నవ్వారు.

"ఇక చాల్లెండి" విసుక్కుంది పార్వతి.

"మా పిల్లలు చిన్నప్పుడు సినిమాకి తీసుకెళ్లమని గొడవ చేస్తే తీసుకెళ్లి తను ఫస్ట్‌క్లాస్ టిక్కెట్ కొనుక్కుని వాళ్లని థర్డ్‌క్లాస్‌లో కూర్చోబెట్టేవాడు. ఇంటర్ వెల్‌లో ఒక చిప్స్ పేకెట్ కొని ఇద్దర్నీ తినమనేవాడట. ఒక కూల్‌డ్రింక్ ఇద్దర్నీ చెరి కాస్త తాగమనేవాడుట" అని పకపకా నవ్వాడు మోహన్.

"చాల్లెండి. వాడిది పీనాసితనం ఏం కాదు. పొదుపుగా ఉంటాడు. చిన్నప్ప టినుంచీ వాడు అంతే. రూపాయితో పోయేదానికి పదిరూపాయలు ఎందుకు ఖర్చు పెట్టాలి అనేవాడు" అంటూ తమ్ముడిని సమర్థించుకుంది పార్వతి.

"అంతేలే... చిల్లర కొట్టోడిది అన్నీ చిల్లర బుద్ధులే మరి" అన్నాడు మోహన్ భార్యని ఎత్తి పొడుస్తూ.

ఇంతలో కేటరింగ్ బుకింగ్ క్లర్క్ వచ్చి "సార్! మీల్స్ కావాలా?" అని అడి గాడు.

"అవసరంలేదు" అందరి తరఫున తనే చెప్పింది పార్వతి.

అతను ముందుకు వెళ్లిపోయాడు. ఇంతలో మోహన్ సెల్ రింగయింది.

"హలో..." అన్నాడు మోహన్.

"బావా! నేను సుబ్బారావును.

"చెప్పు."

"సారీ బావా! అక్కాయ్ గుంటూర్లో భోజనాలు అరేంజ్ చేయమంది. మా కొట్లో గుమాస్తాకి యాక్సిడెంట్ అయింది. హాస్పిటల్‌కు తీసుకువెళ్తున్నాను."

"ఏమైంది పాపం?"

"సైకిల్ మీద నుంచి పడ్డాడు. కాలుకి ఫ్రాక్చర్ అయిందేమో పాపం"

"సర్లేవోయ్... నువ్వేం చేస్తావ్. గుంటూరులో నువ్వు స్టేషన్‌కు రావడంలేదు అంతేగా?"

"అంతే బావా"

"సరే... మీ అక్కతో మాట్లాడు" అని వచ్చే నవ్వు ఆపుకుంటూ భార్యకు ఫోన్ అందించాడు.

"సర్లేరా... ఇప్పుడైనా చెప్పావు. నయమే. తీరా గుంటూరుకు వచ్చాక చెప్పావుకాదు. చచ్చేవాళ్లం" అన్నది పార్వతి నిష్ఠూరంగా.

"అది కాదక్కా..." అని సుబ్బారావు ఏదో చెప్పబోయాడు.

"సర్లేరా... మా తిప్పలు మేం పడతాంలే" అని ఫోన్ కట్ చేసింది పార్వతి.

మోహన్, అతని పక్కింటివాళ్లు ఒకరి ముఖం మరొకరు చూసుకుంటూ వచ్చే నవ్వును ఆపుకున్నారు. గట్టిగా నవ్వితే పార్వతి ఫీలవుతుందని కళ్లతోనే సైగలు చేసుకున్నారు. మోహన్ లేచి కేటరింగ్ వాడిని పట్టుకుని మీల్స్ ఆర్డర్ చేసి వచ్చి కూర్చున్నాడు.

"మనకీ రోజున గుంటూరు గోంగూర, పండు మిరపకాయల పచ్చడి, గుత్తి వంకాయ కూర, బాపట్ల మొలకొలుకుల అన్నం రుచి చూసే ఛాన్స్ తప్పిపో యింది" అన్నాడు మోహన్ ట్రాజెడీ మొహం పెట్టి.

పార్వతి భర్తవైపు కొరకొర చూసింది.

***

కొంతకాలం తరువాత సుబ్బారావు ఫోన్ చేసాడు.

"అక్కా! సుందరికి ఎల్లుండి హైదరాబాద్‌లో ఇంటర్వ్యూ వుంది. రేపు ఉదయం పల్నాడుకి గుంటూరులో ట్రైన్ ఎక్కిస్తున్నాను. సికింద్రాబాద్ వచ్చేట ప్పటికి పదిన్నర అవుతుందనుకుంటాను. ఎవరైనా స్టేషన్‌కు వచ్చి రిసీవ్ చేసు కోండి. ఇంటర్వ్యూ అయ్యాక మళ్లీ ట్రైన్ ఎక్కించి ఫోన్ చేయండి. గుంటూ రులో రిసీవ్ చేసుకుంటాను" అన్నాడు.

"ఎల్లుండా? ఒరేయ్ సుబ్బూ! మేము ఊళ్లో ఉండడంలేదు. నువ్వు నీ కూతురి వెంట వచ్చి ఇక్కడ ఏదైనా లాడ్జీలో దిగు. పని పూర్తి చేసుకుని వెళ్లు. సరేనా" అని ఫోన్ పెట్టేసింది పార్వతి.

★



## కుక్కలకి పతకాలు

ఢిల్లీ పోలీసుల దగ్గర ట్రైనింగ్ అయిన కుక్కలు 50 ఉన్నాయి. వీటి వయస్సు రెండేళ్లకి మించి ఉండదు. ఫస్ట్‌క్లాస్ ప్రయాణం, మంచి క్వాలిటీ భోజనం వీటికి ప్రత్యేకం. ఒక్కో కుక్క ఖరీదు పదివేలకు తక్కువ ఉండదు. వీటిని పోషించడానికి ఢిల్లీ పోలీసులకు ఏడాదికి 7.2 లక్షలు ఖర్చవుతుంది. వీటికి ఆర్మీ వెటర్నరీ వారు మంచి తర్ఫీదు నిస్తుంటారు. దేశంలో సిటీ బ్యూటీలకి అందాల పోటీలు జరిగినట్లు ఇటీవల బాంబుల మందుగుండు సామగ్రిని గుర్తించడంలో జరిగిన అఖిలభారత కుక్కల పోటీలో రోజీ (ఎడమ)కి స్వర్ణ పతకం, అనూరాధకి రజత పతకం లభించాయి. రోజీకి గత సంవత్సరం కూడా స్వర్ణపతకం లభించడం విశేషం.

-తటవర్తి

